హామీలు నీటిమూటలే..

- ప్రచారాస్త్రాలుగా ఉక్కు పరిశ్రమ, సాగునీటి ప్రాజెక్టులు
- ఆ తర్వాత మరుగున పడేస్తున్న నేతలు
- ఎవరికీ పట్టని బయ్యారం, తులారాం ప్రాజెక్టులు



బయ్యారంలో ఇనుపరాయి నిల్వ ఉన్న పెద్దగుట్ట

ఇల్లెందు: ప్రతీ ఎన్నికల సమయంలో పార్టీలకు ప్రచారాస్త్రాలుగా మారే అంశాలు ఆ తర్వాత మరుగున పడిపోతున్నాయి. దీంతో ఎన్నికల సమయాన ఇచ్చే హామీలు నీటిమూటలుగానే మిగిలిపోతుండగా ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. ఇల్లెందు నియోజకవర్గ నాయకులకు ఎన్నికల సమయాన ఉక్కుపరిశ్రమ, బయ్యారం, తులారాం ప్రాజెక్టులు గుర్తుకొస్తాయి. ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని, బయ్యారం పెద్దచెరువు, తులారాం ప్రాజెక్టు కాల్వలను ఆధునికీకరించడంతో పాటు తులారాం ప్రాజెక్టు ఎత్తు పెంచుతామని హామీలు ఇవ్వడం.. ఆ తర్వాత అమలు మరిచి పోవడం సర్వసాధారణమై పోయింది.

కేంద్రం ఇవ్వదు, రాష్ట్రం పెట్టదు

బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని రాష్ట్ర పునర్విభజన చట్టంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆ హామీని ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం అమలుపర్చకపోగా బయ్యారంలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటుకు వనరులు లేవని సుప్రీం కోర్టులో అఫడవిట్ సమర్పించింది. అయితే 'బయ్యారం ఉక్కు – తెలంగాణ హక్కు' నినాదాన్ని ఎత్తుకున్న బీఆర్ఎస్ సైతం పరిశ్రమ ఏర్పాటుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు.

అభివృద్ధికి నోచుకోని పెద్దచెరువు

కాకతీయరాణి బయ్యమాంబ నిర్మించిన బయ్యారం పెద్దచెరువు అభివృద్ధిపై పాలకులు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారు. 2005లో భారీ వర్షాల కారణంగా పెద్దచెరువు కట్టకు గండిపడటంతో 2009లో అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కట్ట మరమ్మతులతో పాటు కాల్వల సీసీ లైనింగ్‌కు సుమారు రూ.10 కోట్ల నిధులు విడుదల చేశారు. అయితే వైఎస్సార్ మరణానంతరం చెరువు కాల్వల అభివృద్ధిని పట్టించుకునేవారు కరువయ్యారు.

రిజర్వాయర్ ఊసేది?

భద్రాద్రి జిల్లాలో నిర్మించనున్న సీతారామ ప్రాజెక్టు నీటిని టేకులపల్లి మండలం రోళ్లపాడు చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మళ్లించేందుకు డిజైన్ చేశారు. ఆ నీటిని గ్రావిటీ ద్వారా బయ్యారం పెద్దచెరువుకు మళ్లించి చెరువును రిజర్వాయర్‌గా మార్చి ఖమ్మం జిల్లాలోని పాలేరుకు సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణ శంకుస్థాపన సందర్భంగా చేసిన ఈ ప్రకటన కూడా కార్యరూపం దాల్చలేదు.

హామీగానే 'తులారాం'

బయ్యారం, మహబూబాబాద్ మండలాల సరిహద్దులో వట్టేరుపై తులారాం(బీఎస్ గుప్తా) ప్రాజెక్టును నిర్మించారు. కుడి, ఎడుమ కాల్వలను నిర్మించి రెండు మండలాలకు సాగునీటితో పాటు మహబూబాబాద్‌కు తాగునీరు అందించేలా డిజైన్ చేశారు. ఈ డిజైన్ చెక్‌డ్యాంలా మారడంతో కుడికాల్వ పరిధిలో ఉన్న బయ్యారం మండలంలోని కొన్ని గ్రామాలకు కాల్వను నిర్మించి సాగునీరు అందిస్తున్నారు. కానీ, ఎడుమకాల్వ పరిధిలో ఎలాంటి పురోగతి లేదు. ప్రాజెక్టును రీ డిజైన్ చేసి ఎత్తు పెంచితే కుడి, ఎడుమ కాల్వలకు సాగునీటికి ఢోకా ఉండదని తెలిసినా ఎవరూ పట్టించుకోకపోవం రైతులకు శాపంగా మారింది.

క్లుప్తంగా

చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం బాబూక్యాంప్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని పేల్చి వేస్తామని ఆలయ కమిటీ సభ్యులను బెదిరిస్తున్న వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని శుక్రవారం చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దారా రమేశ్ మాట్లాడారు. ఆలయ కమిటీ సభ్యులను చంపుతామని జిహాద్ పేరుతో బెదిరింపులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో గడిదాసి వెంకటేశ్వర్లు, చిరుకూరి నాగేశ్వరరావు, దారా రమేశ్, గంగాదరి సీత, ఎంవీకేవీ శర్మ పాల్గొన్నారు.

ఆంగ్ల భాషపై పట్టు పెంచుకోవాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్

ఇల్లెందురూరల్: పోటీ పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, మంచి ఉద్యోగం సాధించేందుకు ఆంగ్ల భాషపై పట్టు పెంచుకోవడం అవసరమని మణుగూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల భాషపై పట్టు అంశంపై శుక్రవారం నిర్వహించిన సెమినార్‌లో ఆయన ప్రసంగించారు. ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు ఆచరణాత్మక చిట్కాలు, వ్యూహాలను పరిచయం చేశారు. ఇంగ్లిష్‌లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవడానికి ప్రతి విద్యార్థి ప్రయత్నించాలని సూచించారు. ఆంగ్ల భాష నేర్చుకోవడం అంత కష్టమైన పనేమీ కాదని, ఎవరైనా సులభంగా నేర్చుకోవచ్చని తెలిపారు. కానీ, ఆంగ్ల భాషతో పాటు సొంత భాష అయిన తెలుగుపై కూడా మమకారం పెంచుకోవాలని సూచించారు. పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ బిందుశ్రీ, అధ్యాపకులు తోడేటి రాజు, కిరణ్‌కుమార్, శేఖర్, చెంచు రత్నయ్య, ఇంద్రాణి, రమేశ్, సరిత, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయన గెలిస్తే.. పట్టాలు ఉండవు..



కొత్తగూడెంఅర్బన్: ప్రచారంలో మాట్లాడుతున్న వనమా వెంకటేశ్వరరావు



సుజాతనగర్: ప్రచారం చేస్తున్న వనమా మనవరాళ్లు అలేఖ్య, మనీషా

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం నియోజకవర్గంలో జలగం వెంకట్రావును గెలిపిస్తే క్రమబద్ధీకరణ పట్టాలను రద్దు చేయిస్తాడని, ఖాళీ స్థలాలతో పాటు ఇంటి స్థలాల్లోనూ బోర్డులు పెడతాడని బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం, రామవరంలలో కోనేరు సత్యనారాయణ(చిన్ని), ఎడవల్లి కృష్ణతో కలిసి వనమా ప్రచారం నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను జంట నగరాలుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. గతంలో జలగం గెలిచి చేసిందేమీ లేదని విమర్శించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వనమా మనవరాళ్ల ప్రచారం

సుజాతనగర్: కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం సుజాతనగర్‌లో వనమా మనవరాళ్లు అలేఖ్య, మనీషా ప్రచారం చేశారు. సుజాతనగర్‌కు చేరుకున్న అలేఖ్య, మనీషాలకు అక్కడి నాయకులు, కార్యకర్తలు డప్పు వాయిద్యాలు, నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో వనమా చేసిన అభివృద్ధిని చూసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తులసిరెడ్డి, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాసన, శోభారాణి, గణేశ్ పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకుంటాడు..

కొత్తగూడెంఅర్బన్: ఆపదలో ఆదుకునే నాయకుడు వనమా వెంకటేశ్వరరావు అని, ఆయన గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వార్డు కౌన్సిలర్ సాహేరబేగం అన్నారు. శుక్రవారం 25వ వార్డులో జరిగిన గడపగడపకూ వనమా కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్లు కరపత్రాలు పంపిణీ చేశారు. దామోదర్, మోరె రూప, విజయలక్ష్మి, సత్యభామ, సుజాత, కల్యాణి, మహ్మద్ యూనుస్, సుధాకర్, కుమార్, శ్రీరాములు, వాసు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠాపన



ఆలయంలో అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

టేకులపల్లి: మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో రెండు రోజుల పాటు నిర్వహించిన శిలా విగ్రహాల ప్రతిష్ఠాపన వేడుకలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. మొదటిరోజు ఉదయం 5 గంటల నుంచి రాత్రి వరకు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండోరోజు ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక పూజలతోపాటు మహాయంత్ర స్థాపన చేశారు. అనంతరం ఉయదం 9.23 గంటలకు శ్రీసోమలింగేశ్వరస్వామి, జంటనాగులు, అభయాంజనేయస్వామి, శ్రీసరస్వతిదేవి విగ్రహాలను పూజారి మంతోజు పవనాచార్యుల బృందం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించారు. అన్నదానం చేశారు.

విద్యుత్ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం



ప్రచారం నిర్వహిస్తున్న కూనంనేని సాంబశివరావు, కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచ: విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సంక్షేమమే ధ్యేయమని కాంగ్రెస్ బలపర్చిన కొత్తగూడెం సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం స్థానిక కేటీపీఎస్ అంబేడ్కర్ సెంటర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా గేట్ మీటింగ్ నిర్వహించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వీటీడీపీ ద్వారా స్థానికులకు ఉద్యోగాలు కల్పించానని తెలిపారు. కొందరు డబ్బు సంచులతో వస్తున్నారని, వారి ఆటలు సాగకుండా తగు గుణపాఠం చెప్పాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎన్నో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశానని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అన్నిరకాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఈసారి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, డాక్టర్ శంకర్ నాయక్, ఎస్‌ఏ జలీల్, మల్లెల రామనాథం, నల్లమల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే భవిష్యత్ ఆగమే..

ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ



కామేపల్లి : ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ, నాయకులు

కామేపల్లి: కాంగ్రెస్ పార్టీకి గ్యారంటీ, వారంటీ లేదని.. ఆ పార్టీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి ఓటు వేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు హరిప్రియ వెల్లడించారు. ఈ విషయాన్ని గుర్తించి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనను ప్రజలు మరోసారి గెలిపించాలని కోరారు. కామేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేసిన ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో గత 60 ఏళ్లలో జరగని అభివృద్ధి బీఆర్ఎస్ పాలనలో చేసి చూపించానని తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు, నాయకులు తీర్థాల చిదంబరరావు, బోడేపూడి అనురాధ, గుంపెనపల్లి అనంతరాములు, మూడ్ దుర్గాజ్యోతి, జాటోత్ జాయ్‌లూసీ, మూడ్ కృష్ణప్రసాద్‌నాయక్, బోడేపూడి వీరప్రతాప్, వడియాల కృష్ణారెడ్డి, కొమ్మినేని శ్రీనివాసరావు, చల్లా హరి, ఆంతోటి అచ్చయ్య, అజ్మీరా రాజు, తూము బాబు, చల్లా నాగేంద్రబాబు, దండగల దేవేందర్, భట్టు శంకర్, కేలోత్ భాస్కర్, కొనకంచి శంకర్, ఉప్పుగండ్ల వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

గార్ల/టేకులపల్లి: మండలంలో చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ కోరారు. గార్ల మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు హరిప్రియ సమక్షాన బీఆర్ఎస్‌లో చేరారు. నాయకులు లింగాల ఉమేష్, రమేష్, మోతీలాల్, తదితరులు పాల్గొన్నారు. ఇక టేకులపల్లి మండలం మంగ్యాతండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో బానోతు శంకర్ ఆధ్వర్యాన చేరగా వారిని హరిప్రియ ఆహ్వానించారు.

విస్తృత ప్రచారం

ఇల్లెందు/ఇల్లెందురూరల్/టేకులపల్లి: బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు హరిప్రియను గెలిపించాలని కోరుతూ ఇల్లెందులో మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మడత రమ, మడత వెంకట్‌గౌడ్ ప్రచారం చేశారు. దివ్యాంగుల ఆధ్వర్యాన హరిప్రియకు మద్దతుగా ర్యాలీ నిర్వహించగా వెంకట్ మాట్లాడారు. కౌన్సిలర్ కొండపల్లి సరిత, నాయకులు రవినాయక్, కోటేశ్వరరావు, నారాయణ, శ్రీనివాసరెడ్డి, సారిక పాల్గొన్నారు. గ్రామాల్లో హరిప్రియను గెలుపు కోరుతూ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌తో పాటు యాకూబ్, ఘాజీ, యాకయ్య టేకులపల్లి మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వరప్రసాద్, బాలు ఆధ్వర్యాన ప్రచారం చేశారు.

కాంగ్రెస్ గెలుపుతోనే అందరికీ న్యాయం

ఇల్లెందు కాంగ్రెస్ అభ్యర్థి కనకయ్య



ఇల్లెందురూరల్ : కొల్లాపురంలో కాంగ్రెస్‌లో చేరిన వారితో కోరం కనకయ్య

ఇల్లెందురూరల్: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఇల్లెందు అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య తెలిపారు. ఇల్లెందు మండలంలోని సుదిమళ్ల, బొజ్జాయిగూడెం, పూబెల్లి, మొండితోగు, 21పిట్ ఏరియాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా స్థానికులు ఘన స్వాగతం పలకగా, ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాను గోదావరి జలాలతో తడపడమే లక్ష్యంగా రోళ్లపాడులో సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం కేసీఆర్ ఆతర్వాత విస్మరించారని ఆరోపించారు. అలాగే, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితబంధు, గురుకులాల మంజూరులో నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి కాంగ్రెస్‌కు అవకాశమిస్తే ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని కనకయ్య తెలిపారు. అనంతరం కొల్లాపురంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, పీఏసీఎస్ చైర్మన్ మెట్టెల కృష్ణతోపాటు మెట్టెల శిరోమణి, పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, మండల రాము, కల్తి పద్మ, పాయం స్వాతి, పూనెం కవిత, ధనసరి స్రవంతి, వెంకటేశ్వర్లు, సైదులు, కిరణ్, వెంకటమ్మ, ప్రసాద్, జానీ, నర్సయ్య, గోపి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఓటమే లక్ష్యం

ఇల్లెందు/గార్ల/టేకులపల్లి: ప్రజాకంటకంగా పాలిస్తున్న బీఆర్ఎస్‌ను ఓడించడమే సీపీఐ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కె.సారయ్య స్పష్టం చేశారు. ఇల్లెందులో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య తరఫున ప్రచారంలో పాల్గొన్నారు. అవినీతి అక్రమాలకు తెరలేపిన కేసీఆర్ పాలనను అంతమొందించాలని కోరారు. పదేళ్లలో ఇచ్చిన ఏ వాగ్దానాన్ని అమలుచేయలేదని ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డి.శంకర్, బంధం నాగయ్య, రవీందర్, షంషుద్దీన్, కొమురయ్య, చంద్రకళ, లక్ష్మి, సుమతి, రాజారాం, గణపతి, రాజమొగిలి తదితరులు పాల్గొన్నారు. గార్ల మండలంలో కనకయ్యను గెలిపించాలని కోరుతూ పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యాన నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించాడు. జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు తోపాటు తాళ్లపల్లి కృష్ణగౌడ్, అజ్మీరా బన్సీలాల్, మాలోత్ వెంకట్‌లాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో నాయకులు భూక్యా దేవా, పూనెం సురేందర్, రెడ్యా నాయక్, పోశాలు, గణేష్, మంగీలాల్, మధురెడ్డి, సంజయ్, భద్రు ఆధ్వర్యాన ప్రచారం చేశారు.

జోరుగా పలు పార్టీల ప్రచారం..

జూలూరుపాడు: కాంగ్రెస్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం పలుగ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లేళ్ల వెంకటరెడ్డి, దుద్దుకూరి మధుసూదన్‌రావు, పొన్నెకంటి సతీశ్‌కుమార్, గాదె నిర్మల, రోకటి సురేశ్, దుద్దుకూరి సుమంత్, నున్నా రంగారావు, లేళ్ల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, బీఆర్ఎస్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గెలుపు కోసం ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించాయి. కార్యక్రమంలో యల్లంకి సత్యనారాయణ, చెరుకుమళ్ల రుక్కయ్య, ఎదళ్లపల్లి వీరభద్రం, పీజీ కృష్ణమూర్తి, చావా వెంకటరామారావు, దుద్దుకూరి నాగేశ్వరరావు, మూడ్ చిట్టిబాబు, భూక్యా కళావతి తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లిలో..

టేకులపల్లి: ఇల్లెందు సీపీఎం ఎమ్మెల్యే అభర్థిగా బరిలో దిగిన దుగ్గి కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబూరావు కోరారు. ఆయన శుక్రవారం అభ్యర్థి దుగ్గి కృష్ణతో కలిసి పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఈసం నర్సింహారావు, వీరన్న, అంబటి శ్రీనివాస్ రెడ్డి, వజ్జ సురేశ్, బాదావత్ శ్రీను, గుండా వెంకటరెడ్డి, పునెం స్వామి, కుంజా రమేశ్, కొడెం బోస్, పునేం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, మండలంలోని 36 గ్రామపంచాయతీల్లో శుక్రవారం పోటాపోటీగా తగ్గేదేలే అన్నట్లు ప్రచారాలు జోరుగా సాగాయి. రాత్రీపగలు తేడా లేకుండా మైకు శబ్దాలు, డప్పు మోతలు, కోలాటం ఆటలతో ఊరూవాడ నాయకులు, అభ్యర్థులు సందడి చేస్తున్నారు. బీఎస్పీ అభ్యర్థి, యువకుడు బాదావత్ ప్రతాప్ ఎన్నికల గుర్తు ఏనుగుపై ఓటు వేసి గెలిపించాలని మండల అధ్యక్షుడు పూనెం రామస్వామి, కార్యదర్శి రంజిత్, పద్మ, అరుణలతో పాటు నాయకులు, కార్యకర్తలుప్రధాన పార్టీలకు ధీటుగా ప్రచారం చేస్తున్నారు. అలాగే, స్వతంత్ర అభ్యర్థులు మోకాళ్ల కృష్ణ, చీమల వెంకటేశ్వర్లు, గుమ్మడి అనురాధ, గుగులోత్ భద్రు, జారె భిక్షమయ్య తదితరులను గెలిపించాలని కోరుతూ వారి అనుచరులు ప్రచారంలో నిమగ్నమయ్యారు.

బీఆర్ఎస్‌లో చేరిక

జూలూరుపాడు: మండలంలోని పడమటనర్సాపురం ఎంపీటీసీ సభ్యురాలు కాజా విజయరాణి, రమేశ్ దంపతులు బీఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం పమడమటనర్సాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వారితో పాటు సుమారు 200 కుటుంబాలు బీఆర్ఎస్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో చెరుకుమళ్ల రుక్కయ్య, యల్లంకి సత్యనారాయణ, వీరభద్రం, కృష్ణమూర్తి, వెంకటరామారావు, చిట్టిబాబు, నాగేశ్వరరావు, మోహన్‌రావు, రామకృష్ణ, శ్రీను, వెంకట్రామ్, మల్లికార్జున్ రావు, సత్యనారాయణ, రాము, పుల్లయ్య, కనకయ్య, లక్ష్మణ్‌రావు, రామారావు, శంకర్, వెంకట్రామ్, మంగ్యా, వినోద్‌కుమార్, బాబులాల్ పాల్గొన్నారు.

పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మేదరబస్తీలోని శ్రీరాగాప్లే స్కూల్‌లో శుక్రవారం మేము – మన ఊరు – పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్ మాట్లాడుతూ.. స్కూల్ ఆవరణ, చుట్టుపక్కల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ప్లేస్కూల్ చిన్నారులకు, ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతిఒక్కరూ కూడా వారివారి ఇళ్లలో తడి, పొడి చెత్తను వేరుగా చేసి చెత్తకుండీల్లో వేయాలని, లేకపోతే ఇళ్ల ముందుకు వచ్చే మున్సిపల్ కార్మికులకు అందజేయాలని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను కూడా పాటించాలని ఆయన వివరించారు. అనంతరం ప్లేస్కూల్‌లోని పిల్లల తరగతి గదులను శుభ్రం చేయించడంతోపాటు పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మల్లారపు కవిత, ఉపాధ్యాయులు రాంబాబు, సంధ్య, పూజిత, నాగమణి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్షదీపోత్సవం, క్షీరాబ్ది ద్వాదశి వ్రతం

పాల్వంచ: పట్టణంలోని భజన మందిర రామాలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో లక్షదీపోత్సవం, సామూహిక తులసి ఆరాధన, సామూహిక క్షీరాబ్ది ద్వాదశి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా వందలాది మంది భక్తులు ఈ వ్రతానికి హాజరై పూజలు నిర్వహించారు. ఈఓ రజినీకుమారి ఆధ్వర్యంలో అర్చకులు వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చలవాది ప్రకాశ్, ముత్తినేని శ్రీనివాసరావు, శ్రీనివాస్, కొప్పవరపు రాము, సింధు, చారి తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీస్

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ! నా యొక్క దిగువ తెలిపిన క్లయింట్స్‌కు సంబంధించిన **01. నాగిరెడ్డి రామిరెడ్డి**, S/o. నరసింహారెడ్డి, వయస్సు : 62 సం॥లు, వృత్తి: వ్యవసాయం, R/o. 4-2-24, శ్రీనగర్ కాలనీ, ఖానాపురం హవేలి, ఖమ్మం, **02. నాగిరెడ్డి శ్రీలత**, W/o. నాగిరెడ్డి రామిరెడ్డి, వయస్సు : 54, వృత్తి : గృహిణి, R/o. 4-2-104, ఖానాపురం హవేలి, ఖమ్మం. **03. నల్ల ప్రవళిక**, W/o. నల్ల సురేష్‌రెడ్డి, వయస్సు : 26, వృత్తి : గృహిణి, R/o. 6-1-5/2/1, రేణుక Apts., పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పైన తెలిపిన నా క్లయింట్స్‌కు సంబంధించిన స్థిరాస్తి దస్తావేజులు వారు ది. 19-11-2023 నాడు ఇల్లందు నుండి పాల్వంచ బస్‌లో వస్తుండగా టేకులపల్లివద్ద వారికి చెందిన దస్తావేజులు ఉన్న బ్యాగు పోవడం జరిగినది. వాటి వివరాలు :

01) నా 1వ క్లయింట్‌కు చెందిన స్థిరాస్తి Doc. No. 265/2018, ఆస్తి వివరములు : మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, పెనుగొండ గ్రామ పంచాయతీలో సర్వే నెం. 280లో 7 గుంటలు, సర్వే నెం. 281లో 0.39 గుంటలు, 282లో 1.07 గుంటలు, మొత్తం-2.13 గుంటల వ్యవసాయ భూమి కలదు అట్టి భూమికి హద్దులు : తూర్పు, ఉత్తరం, దక్షిణం : నాగిరెడ్డి రామిరెడ్డిగారి వ్యవసాయ భూమి (నా 1వ క్లయింట్), పడమర : కాలే పోషాలు గారి వ్యవసాయ భూమి కలదు.

02) నా 2వ క్లయింట్‌కు చెందిన స్థిరాస్తి Doc. No. 4719/2017, ఆస్తి వివరములు: మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, పెనుగొండ గ్రామ పంచాయతీలో సర్వే నెం. 282లో 0.16 గుంటల వ్యవసాయ భూమి కలదు అట్టి భూమికి హద్దులు : తూర్పు, పడమర, దక్షిణం : మాధవపెద్ది చల్మారెడ్డి గారి భూమి, ఉత్తరం: ఇతరుల వ్యవసాయ భూమి కలదు.

03) నా 2వ క్లయింట్‌కు చెందిన స్థిరాస్తి Doc. No. 7600/2017, ఆస్తి వివరములు: మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, పెనుగొండ గ్రామంలో సర్వే నెం. 284లో 1.30 గుంటల వ్యవసాయ భూమి కలదు అట్టి భూమికి హద్దులు : తూర్పు: నాగిరెడ్డి రామిరెడ్డి గారి వ్యవసాయ భూమి, పడమర : కాలే కట్టయ్య గారి వ్యవసాయ భూమి, ఉత్తరం : నాగిరెడ్డి రాంరెడ్డిగారి వ్యవసాయ భూమి, దక్షిణం : నాగిరెడ్డి రాంరెడ్డి గారి వ్యవసాయ భూమి కలదు.

04) నా 3వ క్లయింట్‌కు చెందిన స్థిరాస్తి Doc. No. 1135/2022, ఆస్తి వివరములు: ప్రకాశం జిల్లా, యర్రగుంటపాలెం సబ్ డివిజన్, ముటుకుల గ్రామ పరిధిలో సర్వే నెం. 659-2లో 9.80 సెంట్ల వ్యవసాయ భూమి కలదు. అట్టి భూమికి హద్దులు : తూర్పు: బొద్దు అచ్చిరెడ్డి గారి వ్యవసాయ భూమి మరియు ప్రభుత్వం వారి భూమి, పడమర : అల్లం దొరబాబు మరియు ఇతరుల వ్యవసాయ భూమి, ఉత్తరం : రామన బోయిన వెంకటేశ్వర్లు, దక్షిణం : డొంక హద్దు.

మా క్లయింట్లకు చెందిన పైన తెలిపిన స్థిరాస్తులకు సంబంధించిన దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల వారు నాయొక్క క్లయింట్స్‌కు గాని లేదా నాకు గాని ఫోన్ చేసి అప్పగించగలరు. అట్టి వారికి తగిన పారితోషికం చెల్లించబడును.

సం/- గాజుల రామమూర్తి
ఎస్. రాంబాబు
న్యాయవాదులు, కొత్తగూడెం
సెల్ : 99893 23202.